ఓటర్ జాబితాపై అభ్యంతరాలు తెలుపాలి

రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవోల సమావేశం

గణపురం : మాట్లాడుతున్న ఎంపీడీవో భాస్కర్

గణపురం/ మహదేవపూర్ (కాటారం)/ చిట్యాల/ మహాముత్తారం/ టేకుమట్ల/ పలిమెల/ములుగురూరల్/ తాడ్వాయి/వాజేడు, సెప్టెంబర్ 19 : ఓటర్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే తమకు తెలుపాలని ఎంపీడీవోలు భాస్కర్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, శ్రీనివాస్‌రావు, అనిత, శ్రీనివాస్, రామకృష్ణ, సుమనవాణి, విజయ, మహదేవపూర్, టేకుమట్ల మండల ప్రత్యేకాధికారులు వీరభద్రయ్య, శైలజ అన్నారు. గురువారం ఆయా మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు వార్డుల విభజన పూర్తిగా చేశామని, మార్పులు, చేర్పులు ఉంటే తమకు తెలియజేయాలన్నారు. ఓటరు లిస్ట్‌లో అభ్యంతరాలు, సవరణలుంటే లిఖిత పూర్వకంగా సంబంధిత జీపీ కార్యదర్శులకు అందజేయాలని తెలిపారు. గ్రామాల్లో నివా సం లేనివారు, వివాహం చేసుకొని ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, చనిపోయిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు సహకరించాలని నాయకులను కోరారు. కార్యక్రమంలో మహదేవపూర్ తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మండలాధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్‌రావు, ఎండీ అక్బర్ ఖాన్, ఆకుల శ్రీధర్, మాజీ ఎంపీపీ బన్సోడ రాణీబాయి బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీంఖాన్, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీధర్‌బాబు, మహాముత్తారం తహసీల్దార్ శ్రీనివాస్, పలిమెల మండలంలో మేకల రాజమ్మ, దండేర రాజేందర్, జనగామ రామ్మూర్తి, ములుగులో ఎంపీవో రహిమోద్దీన్, సూపరింటెండెంట్ భాస్కర్, వాజేడులో నాయకులు కృష్ణారెడ్డి, డెనార్జున్‌రావు, పూనెం రాంబాబు, మురహరి, కొప్పుల రఘుపతిరావు, కిశోర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్ 19: అంగన్‌వాడీ కేంద్రాల్లోనే బాల్యం బలోపేతం కావాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, టీఎస్‌డబ్ల్యూఐడీసీ ఇంజినీరింగ్ అధికారులతో అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. సాక్ష్యం అంగన్‌వాడీ పథకం ద్వారా 50 కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కోసం నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. అంగన్‌వాడీల నవీకరణలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, పెయింటింగ్ పనులు, పండ్లు కూరగాయల తోటలు పెంపకం లాంటి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సంక్షేమ అధికారి చిన్నయ్య, సీడీపీవోలు అవంతి, రాధిక, టీఎస్‌డబ్ల్యూఐడీసీ ఈఈ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనకు ఉద్యమించాలి

ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 19: సామాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అన్నారు. గురువారం ఐద్వా జిల్లా కమిటీ ఆ ధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో ఐద్వా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించగా ఆమె హాజరయ్యారు. ముందుగా సీపీఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి, ఐద్వా మహబూబ్‌నగర్ జి ల్లా నిర్మాత లక్ష్మమ్మ మృతికి మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. అ నంతరం అరుణ జ్యోతి మాట్లాడుతూ అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న మహిళలపై లైంగిక వేధింపులు నిత్యకృ త్యం అవుతున్నాయన్నారు. వీటిని అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రీతి, మహిళా సంఘం నాయకులు ఉషారాణి, రజిత, సౌందర్య, గీత, పులి శ్రీదేవి, జ్ఞానేశ్వరి, వెంకటమ్మ, రాజీ రమ్మ, దబ్బెడ సారక్క, కోమల తదితరులు పాల్గొన్నారు.

రైతు నాయకుల అరెస్టు

- హైదరాబాద్‌కు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు
- ఖండించిన బీఆర్ఎస్ నాయకులు

గోవిందరావుపేట : పస్రా పోలీస్‌స్టేషన్‌లో నినాదాలు చేస్తున్న రైతు కోఆర్డినేటర్లు

ములుగురూరల్, సెప్టెంబర్ 19 : ములుగు జిల్లా కేంద్రంలో గురువారం ఉదయం రైతు బంధు సమితి మాజీ సభ్యులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల సమస్యలపై ప్రజాభవన్ ముట్టడికి వెళ్తున్న తమ ను అరెస్టు చేయడం సరికాదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణ మాఫీని ఎ లాంటి షరతులు లేకుండా చేయాలని డి మాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో నాయకులు ఎండీ అంకూస్, గొర్రె స మ్మయ్య, సుద్దాల రాములు, రవి, సాలెందర్‌రావు, హర్సింగ్, సాగర్, ములుగు, జాకారం, బండారుపల్లి కాసిం దేవిపేట, అబ్బాపురం, పత్తిపల్లి, దేవగిరి పట్నం రైతులు తదితరులు ఉన్నారు.

అరెస్టు హేయమైన చర్య..

గోవిందరావుపేట/వెంకటాపూర్ : బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ప్రజాభవన్ ముట్టడికి వెళ్తున్న నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య అని గ్రామ రైతు బంధుసమితి మాజీ కోఆర్డినేటర్లు అన్నారు. గురువారం ఉదయం కోఆర్డినేటర్లు హైదరాబాద్‌కు వెళ్లకుండా అరెస్టు చేసి పస్రా పీఎస్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ గోవిందరావుపేట మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, మండల, గ్రామ రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు కొరసాని శ్రీనివాస్‌రావు, సూడి పద్మారెడ్డి, అకినేపల్లి రమేశ్, లావుడ్యా వాగ, అజ్మీరా సురేశ్, టీ శ్రీనివాసాచారి, వెంకట్రాములు, బండి రాజశేఖర్, వెంకటాపూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షు డు లింగాల రమణారెడ్డి, బీఆర్ఎస్ నా యకులు పోశాల వీరమల్లు, ఎండీ ఆలీమి యా, అబ్బ గోపాల్‌రెడ్డి, చంటి భద్రయ్య, దగ్గు ప్రభాకర్, ఓల్లాల భిక్షపతి, ఏలూరి వెంకట్రాజం, సుధాకర్, రవి పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు..

ములుగు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

ములుగురూరల్, సెప్టెంబర్ 19 : ములుగు నియోజకవర్గ రైతులు, రైతు బంధు సమితి మాజీ సభ్యులను పోలీసులు ఎక్కడికక్కడ అక్రమ అరెస్టు చేయడం సరికాదని ములుగు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. గురువారం ఒక ప్రకటనలో ఆమె అరెస్టులను ఖండించారు. అధికారంలోకి వస్తే ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు రైతులను మోసం చేసిందన్నారు. కనీసం 40శాతం రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. రైతులు వారి సమస్యలను శాంతియుతంగా తెలుపడానికి వెళ్తుంటే నిర్బంధించడం హేయమైన చర్య అన్నారు. తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారని, త్వరలో బుద్ధి చెప్తారని అన్నారు. జిల్లాలో అరెస్టు అయిన రైతులు, రైతు నాయకులు ఎవరు కూడా అధైర్య పడొద్దని పేర్కొన్నారు. రైతుల పక్షాన, ప్రజల పక్షాన పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని తెలిపారు.

చేతి వృత్తులను ప్రోత్సహించేందుకే 'పీఎం విశ్వకర్మ యోజన'

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 19 : చేతి వృత్తులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడీవోసీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం అమలుపై పరిశ్రమలు, పంచాయతీ తదితర శాఖల జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశ్వకర్మ పథకానికి జిల్లాలో 3,172 మంది దరఖాస్తు చేసుకోగా 1,179 మందిని శిక్షణ నిమిత్తం సిఫారసు చేసినట్లు చెప్పారు. 340మంది శిక్షణ పూర్తి చేసుకోగా 143 మంది రుణాలు పొందారని, మిగిలినవి పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. లబ్ధిదారులను ఎంపిక చేసి వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తారన్నారు. అధునాతన వృత్తి పరికరాల కొనుగోలుకు రూ.15వేల ఆర్థిక సాయంతోపాటు అదనంగా రూ.లక్ష వరకు రుణం మంజూరు చేస్తారని చెప్పారు. జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని పరిశ్రమలశాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి సిద్ధార్థరెడ్డి, డీపీవో నారాయణరావు, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ కమిషనర్ నవీన్‌కుమార్, పీఎం విశ్వకర్మ డొమైన్ ఎక్స్‌పర్ట్‌లు నిషిధర్‌రెడ్డి, యుగేంధర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, రైస్ మిల్లర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర్

ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

ములుగురూరల్, సెప్టెంబర్ 19 : వానకాలం సీజన్‌లో రైతులు పండించే ధాన్యం కొనుగోళ్లకు సివిల్ సప్లైశాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఆయన అధికారులు, రైస్‌మిల్లర్లతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులను రైస్‌మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మోసం చేయకుండా చూడాలన్నారు. అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, సంపత్‌రావు, సివిల్‌సప్లై అధికారి హైజార్‌హుస్సేన్, మేనేజర్ రాంపతి, డీసీవో సర్దార్‌సింగ్, రైస్‌మిల్లర్ల గౌరవ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఉన్నారు.

జీసీసీలో సేల్స్ ఆఫీసర్ తనిఖీలు

మహదేవపూర్, సెప్టెంబర్ 19 : మండల కేంద్రంలోని జీసీసీ (గిరిజన సహకార సంస్థ) కార్యాలయంలో సేల్స్ ఆఫీసర్ అమర్త్యసేన్ గురువారం తనిఖీ చేసి కార్డులను పరిశీలించారు. హెచ్‌పీ గోదాం, స్టాక్ వివరాలను పరిశీలించారు. గ్యాస్ డెలివరీ బాయ్స్‌కి సూచనలు చేశారు. కార్యక్రమంలో జీసీసీ మేనేజర్ హరిలాల్, అమేర్, డెలివరీ బాయ్స్, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హత లేని వైద్యం ..ప్రజల ప్రాణాలతో చెలగాటం

- కాటారంలో జిల్లా వైద్యాధికారుల ఆకస్మిక తనిఖీలో వెలుగులోకి..
- పలు ఆసుపత్రుల నిర్వాహకులకు నోటీసులు

ప్రైవేట్ దవాఖానలో తనిఖీ చేస్తున్న వైద్యాధికారులు

మహదేవపూర్ (కాటారం), సెప్టెంబర్ 19 : అర్హతలేని వైద్యంతో కొందరు కేటుగాళ్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కాటారం మండలంలో గురువారం డిప్యూటీ డీఎంహెచ్‌వో కొమురయ్య, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పలు ప్రైవేట్ దవాఖానలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ రికార్డులు, రిజిష్టర్లను పరిశీలించారు. ఈ తనిఖీల్లో వారికి విస్తుపోయే వాస్తవాలను గుర్తించారు. పేరుకే క్వాలిఫైడ్ డాక్టర్ల పేర్లు ఉన్నాయని, అర్హత లేని వైద్యులతో రోగులకు నాణ్యత లేని వైద్యం అందిస్తున్నారని గుర్తించారు. పలు ఆసుపత్రులల్లో గడువు ముగిసిన మందులు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నట్లు తేల్చారు. పలు రకాల వైద్య పరీక్షలు అర్హత లేని వారితో చేస్తున్నారని తెలిపారు. నిబంధనలు ఉల్లంగించి ప్రజలను మోసం చేస్తున్న నిర్వాహకులకు నోటీసులు ఇచ్చినట్లు అధికారులు చెప్పారు. వారి వెంట పీహెచ్‌సీ డాక్టర్ మౌనిక, సిబ్బంది ఉన్నారు.

'కార్మికులకు 35శాతం లాభాల వాటా ప్రకటించాలి'

ధర్నా చేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 19 : సింగరేణి సంస్థ మొద్దు నిద్ర వదలి కార్మికులకు 35 శాతం లాభాల వాటా ప్రకటించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య అన్నారు. గురువారం సాయంత్రం జీఎం కార్యాలయం ఎదుట టీబీజీకేఎస్ నాయకులు ప్ల కార్డులతో ధర్నా నిర్వహించారు. అ నంతరం జీఎం అబీబ్ హుస్సేన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ 2023-24 సంవత్సరంలో నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, అధికారులు, కార్మిక సంఘాలు అకుంఠిత దీక్షతో కృషి చేశాయన్నారు. ఆరు నెలలు గడిచినా ఇప్పటి వరకు వాస్తవ లాభాలను వెల్లడించక పోవడంతో కార్మికుల్లో అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. కార్మికులు తిరుగబడక ముందే లాభాల వాటాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సదానందం, జాయింట్ సెక్రటరీ రత్నం అవినాశ్, రాంచందర్, సాంబయ్య, మల్లారెడ్డి, నరేశ్‌నేత, వంశీ, సురేశ్, రాజేందర్, శ్రీకాంత్, చంద్రమూర్తి, శంకర్, శ్రీనివాస్, రవికుమార్, సమ్మయ్య, రమేశ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద కేసులో నష్టపరిహారం అందజేత

ములుగురూరల్, సెప్టెంబర్ 19 : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రీ నేషనల్ లోక్ అదాలత్‌లో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వీపీ సూర్యచంద్ర కళ మూడు రోడ్డు ప్రమాద కేసులను పరిష్కరించి బాధితులకు ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి నష్టపరిహారాన్ని ఇప్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నాలుగు బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం మూడు రోడ్డు ప్రమాద కేసులను పరిష్కరించి నష్టపరిహారం కింద బాధితులకు రూ.63లక్షల 50వేలను ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా ఇప్పించామన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కన్నయ్య లాల్, న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ రాజేందర్, రాజశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మప్రగాని వినయ్ కుమార్, న్యాయవాదులు వెంకటేశ్వర్‌రావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కర్కపల్లిలో మెగా వైద్య శిబిరం

గణపురం, సెప్టెంబర్ 19 : మండలంలోని కర్కపల్లిలో గురువారం ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్, అమృత వర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమన్నారు. వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మాజీ సర్పంచ్ పీ నగేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా కొత్తల పండుగ

మొక్కులు చెల్లిస్తున్న ఆదివాసీలు

వాజేడు, సెప్టెంబర్ 19 : మండల వ్యాప్తంగా అన్నిగ్రామాల్లో ఆదివాసీ(గిరిజనులు) గురువారం కొత్తలపండుగ(పెద్దలపండుగ) ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ యేడాది తొలిగా పండించిన కూరగాయలు, ఆకుకూరలతోపాటు వరి కంకులను తమ కులదైవానికి సమర్పించారు. కోళ్లు, మేకలతో మొక్కులు చెల్లించారు. చనిపోయిన కుటుంబ పెద్దలకు బియ్యం ఇచ్చారు. అనంతరం కుటుంబ సమేతంగా బంధుమిత్రులతో కలిసి విందు భోజనాలు ఆరగించారు.

'దళితులపై దాడులను అరికట్టాలి'

ములుగురూరల్, సెప్టెంబర్ 19 : దళితులపై జరుగుతున్న దాడులను కేంద్ర ప్రభుత్వం అరికట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరూరి కుమార్ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులు జరగడమే కాకుండా అంటరానితనంతో చూస్తున్నట్లు తెలిపారు. ఈ విధానాలను అరకట్టాల్సిన అవసరం ఉందన్నారు.

అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తప్పట్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా జన్ను దేవేందర్, ఉపాధ్యక్షులుగా కొత్తూరు సాంబయ్య, సహాయ కార్యదర్శిగా కలవల తిరుపతి, కమిటీ సభ్యులుగా ఓరుగంటి కుమారస్వామి, గుండేటి రవి, కడారి రమేశ్, లంజపల్లి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ఏటూరునాగారం, సెప్టెంబర్ 19 : మండలంలోని రొయ్యూరు, శంకరాజుపల్లి, ఏటూరునాగారంలోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి వీ సురేశ్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందుల నిల్వలు, బిల్లులు, రిజిస్టర్లు పరిశీలించారు. ప్రతి రోజూ డీలర్లు తమ క్రయవిక్రయాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. రైతులకు తప్పకుండాబిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు, పురుగు మందులు విక్రయించొద్దని సూచించారు. స్టాకు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.

అశోక్ తల్లిదండ్రులకు కేక్ తినిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా అశోక్ జన్మదిన వేడుకలు

గోవిందరావుపేట, సెప్టెంబర్ 19 : సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలను అశోక్ స్వగ్రామమైన చల్వాయిలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్‌కట్ చేసి అశోక్ తల్లిదండ్రులకు నాయకులు తినిపించారు. అనంతరం పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, క్రాంతి, సోమయ్య, సీతారాంనాయక్, హరిప్రసాద్, శ్రీకాంత్, అనిల్‌యాదవ్, మాజీ ఎంపీటీసీలు నాగలక్ష్మి, చాపల, ఉమ, మహిళా అధ్యక్షురాలు నాగమణి, జయమ్మ, పలువురు కార్యకర్తలు ఉన్నారు.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

వరిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు

ములుగురూరల్/వెంకటాపూర్, సెప్టెంబర్ 19 : ములుగు జిల్లా కేంద్రంతోపాటు జగ్గన్నపేట జీపీ పరిధిలో, వెంకటాపూర్ మండల పరిధిలోని వరి, పత్తి, మిర్చి పంటలను వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ వీ వెంకన్న, డాక్టర్ ఆర్ విశ్వతేజ, డాక్టర్ డీ వీరన్న, బీ మాధవి, విస్తరణ అధికారి రవికుమార్‌లు పరిశీలించారు. ప్రస్తుత వాతావరణంలో వరిలో బ్యాక్టీరియల్ ఆకు పచ్చ తెగులు ఆశించినట్లు గుర్తించారు. దీని నివారణకు యూరియా వేయడం తాత్కాలికంగా నిలిపివేసి, ప్లాంటోమైసిన్ 0.4 గ్రాములతోపాటు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. పత్తిలో తామర పురుగు, పచ్చదోమ నివారణకు డైపెన్ తయోయురాన్ 1.25 గ్రాములు లేదా ప్లోనికామిడ్ 0.3చన్ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. మిర్చిలో తామర పురుగు, నల్లి పురుగు ఉందని, దీని నివారణకు ఫిప్రోనిల్ 2ఎంఎల్ లేదా డైమైథోయేట్ 2ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. వెంకటాపూర్‌లో ఎవో శైలజా, ఏఈవోలు శ్రీనివాస్, పవన్, సాయికుమార్, రామప్ప రైతు సంఘం అధ్యక్షుడు నరెడ్ల వేణు, రైతులు జంగిలి సంపత్, సాంబయ్య, ఓంకార్, కమలాకర్, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మినీ ట్యాంకు బండ్ పరిశీలన

ములుగురూరల్, సెప్టెంబర్ 19 : ములుగు జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంకు బండ్(తోపుకుంట)ను గురువారం కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులతో కలిసి పరిశీలించారు. వచ్చే నెలలో జరిగే బతుకమ్మ పండుగ సందర్భంగా కావాల్సిన ఏర్పాట్లను ముందస్తు చర్యలో భాగంగా మినీ ట్యాంకు బండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ విజయ్ భాస్కర్, ఇతర అధికారులు ఉన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

డీఎల్‌పీవో వీరభద్రయ్య

మహదేవపూర్ (కాటారం), సెప్టెంబర్ 19 : ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని డీఎల్‌పీవో వీరభద్రయ్య వ్యాపారస్తులు, ప్రజలకు సూచించారు. గురువారం మహదేవపూర్, కాటారం మండలాల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. తడి, పొడి చెత్త నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరు బయట చెత్త వేసినా, వ్యర్థాలను కాల్చినా జరిమానా తప్పదని హెచ్చరించారు. అనంతరం అధికారులు, స్థానికులతో కలిసి ఆయన స్వచ్ఛతా హీ సేవ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు, జీపీ కార్యదర్శులు, సిబ్బంది, సెర్ప్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

21న డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 19: నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు ఈనెల 21న భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి అరూరి శ్యామల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ విజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రయివేట్ సంస్థలో పరకాల, భూపాలపల్లి, మహదేవపూర్, చెన్నూర్ ఏరియాల్లో పని చేయడానికి 35 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. 18 ఏండ్లు పైబడి ఏదైనా డిగ్రీ లేదా డిప్లొమా, బీఎస్సీ అగ్రికల్చర్ ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. వివరాలకు 9701078288, 7702457968 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

28న జిల్లా స్థాయి యువజనోత్సవాలు, సైన్స్ మేళా

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 19 : జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28న జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి యువజనోత్సవాలు, సైన్స్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీహెచ్ రఘు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే కళాకారులు జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. సంబంధించిన సామగ్రిని కళాకారులు తమ వెంట తెచ్చుకోవాలని పేర్కొన్నారు. పోటీల్లో తుది నిర్ణయం న్యాయ నిర్ణేతలు తీసుకుంటారన్నారు. ఆసక్తిగల వారు బయోడేటాను జిల్లా యువజన సర్వీసుల కార్యాలయంలో ఇవ్వాలన్నారు. వివరాలకు 83285 77652, 96180 11096 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

కలెక్టర్‌కు అంగన్‌వాడీల వినతి

ములుగురూరల్, సెప్టెంబర్ 19 : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు అన్యాయం చేసే విధంగా రూపొందించిన జీవో నంబర్ 10ని రద్దు చేయాలని కోరుతూ గురువారం కలెక్టర్ టీఎస్ దివాకరకు అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తక్కువ డబ్బులు చెల్లించి అంగన్‌వాడీలను ఇంటికి పంపించే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా కృషి చేయాలని కలెక్టర్‌ను కోరారు. అ